## విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.05-11-2020న గురువారం ఉదయం గం.11-30 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశము

1/78- విజయవాడ నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ సెక్షన్ నందు రోజు వారి కాంట్రాక్టు పద్దతిపై పని చేయుచున్న 65 మంది కాంట్రాక్టు డ్రైవర్లు ది.01-04-2020 నుండి 30-9-2020 వరకు కౌన్సిల్ వారు C.R నెం.133, ది.12-02-2020 ప్రకారముగా వినియోగించుటకు అనుమతి ఇచ్చియున్నారు. ఈ ప్రకారముగా టెండర్ల ప్రక్రియ పూర్తి అయ్యే సమయానికి ఒక నెల ఆలస్యము అయినందున మే-2020 నెల నుండి అక్టోబర్-2020 వరకు కొనసాగించడమైనది.

కావున ఈ 65 మంది కాంట్రాక్టు డ్రైవర్లు చెత్త తరలించు శానిటేషన్ వాహనాలకు అనగా బిగ్టిప్పర్లు, స్మాల్ టిప్పర్లు మరియు డంపర్ ప్లసర్లు మొదలగు వాహనములపై పని చేయుచున్నారు. వారి యొక్క కాల పరిమితి ది.30.10.2020 నాటికి ముగిసినందున అధికారుల యొక్క ఆదేశాల మేరకు ఒక నెల అనగా నవంబర్-2020 ప్రస్తుత కాంట్రాక్టర్ ద్వారా వేతనాలను చెల్లించుటకు అంచనాలను తయారు చేయగా అగు ఖర్చు రూ.13,35,468/-లను, మరియు తదుపరి కాలానికి 65 మంది కాంట్రాక్టు డ్రైవర్లను 4 నెలల కాలంపాటు అనగా 01-12-2020 నుండి 31-03-2021 వరకు వినియోగించుకొనుటకు వేతనాలు చెల్లించుటకు అంచనాలను ఈ క్రింది విధముగా తయారు చేయడమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | 01-12-2020 నుండి 31-3-2021 | నిర్ణయించబడినవేతనం రూ. | అంచనా మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 1 | డ్రైవర్లు (65) | 65 X 121 రోజులు = 7865 పని దినములు | 605 రోజునకు | 47,58,325.00 |
| | | | | 47,58,325.00 |
| Add ఇయస్ఐ @ 3.25 % | | | | 1,54,646.00 |
| Add ప్రోవిడెంటుఫండ్ @ 13.00% | | | | 6,18,582.00 |
| కాంట్రాక్టు కమిషన్ @ 5% | | | | 2,37,916.00 |
| మొత్తము | | | | 57,69,469.00 |
| లేక మొత్తము | | | | 57,70,000.00 |

కావున పైన పేర్కొనబడిన 65 మంది కాంట్రాక్టు డ్రైవర్లు యొక్క వేతనాలు కొరకు ఒక నెల అనగా నవంబర్ 2020 ప్రస్తుత కాంట్రాక్టర్ ద్వారా వేతనాలను చెల్లించుటకు అంచనాలను తయారు చేయగా అగు ఖర్చు రూ.13,35,468/- లను మరియు తదుపరి 4 నెలల కాలానికి అనగా 01-12-2020 నుండి 31-03-2021 తయారు చేసిన అంచనా వ్యయం రూ.57,70,000/- మంజూరు చేయుటకు కౌన్సిల్ వారి ఆమోదం కోరుచూ మరియు టెండర్లు పిలుచుటకు వ్రాసిన ఆఫీసుసూచనచదవడమైనది.

(ఆర్ .సి. వి1-119056/2020)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు,
,, నోటీసు బోర్డునకు.

పుర పరిపాలనా శాఖ

| | |
|---|---|
| నుండి: | టు: |
| శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ., | మహారాజశ్రీ ప్రత్యేక అధికారి, |
| సెక్రటరీ. | నగరపాలక సంస్థ, విజయవాడ |
| విజయవాడ నగరపాలక సంస్థ, | మరియు జిల్లా కలెక్టర్, |
| విజయవాడ. | కృష్ణా. |

తేది.05-11-2020

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – కౌన్సిల్ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.05-11-2020 గురువారం ఉదయం గం.11-30 ని.లకు జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశపు తీర్మానము పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.

నకలు: కమీషనరు గారి టేబుల్ నకు.

ది.05-11-2020 గురువారం ఉదయం గం.11-30 ని.లకు జరిగిన
కౌన్సిల్ వారి సమావేశపు తీర్మానము

| | |
|---|---|
| 1/78 | ఆమోదించడమైనది. |

సం./-ఎ.ఎండి.ఇంతియాజ్,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టర్, కృష్ణా.

// నకలు //

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.